విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 09, ఫిబ్రవరి 2023

ప్రజాధనాన్ని కొల్లగొట్టిన అదాని ఆస్తులను జప్తు చేయాలి

విశాలాంధ్ర - డోన్ : ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ప్రపంచ కుబేరుల్లో ద్వితీయ స్థానం పొంది ఆర్థిక మోసాలతో ప్రజాధనాన్ని కొల్లగొట్టిన అదాని కార్పొరేట్ కంపెనీ ఆస్తులను తక్షణమే జప్తు చేయాలని మోసాలపై తక్షణమే అతని అరెస్టు చేయాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం డోన్ సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు బ్యాంకుల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో జరిగే నిరసనలను జయప్రదం చేయాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించి కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అప్పగించి అదానీ, అంబానీ వంటి కంపెనీలు దేశం సంపదను దోచుకునేందుకు సహకరించారన్నారు. హిండెన్ బర్గ్ బహిర్గతం చేసిన మోసాలతో అదాని ధన దాహం వల్ల ఎల్ఐసి ఎస్బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు వేలాది కోట్ల రూపాయలు నష్టం జరిగింది. వాస్తవాలు బహిరంగీతమైనప్పటికీ పార్లమెంట్లో చర్చించడానికి నరేంద్ర మోడీ సిద్ధం కాకపోవడం చాలా దారుణమన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను విస్మరించి బడా కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇవ్వడం ముఖ్యంగా ఏపీకి ప్రత్యేక హెూదా విభజన హామీలను పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా బిజెపి పాలిత రాష్ట్రాలకు వరాలు ప్రకటించడం

దుర్మార్గమన్నారు. పక్కన ఉన్న కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టులకు ఐదువేల కోట్లు కేటాయించడం వల్ల భవిష్యత్తులో రాయలసీమ ప్రజలకు సాగునీటికి అన్యాయం జరుగుతుందన్నారు. అందుకే ఫిబ్రవరి 10న అధాని ఆస్తులు జప్తు చేయాలని ఏపీకి బడ్జెట్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ జరిగే నిరసనలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాధాకృష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ వి.నారాయణ,డి హెచ్‌పిఎస్ జిల్లా నాయకులు కె.ప్రభాకర్, సీపీఐ డోన్ మండల కార్యదర్శి ఎస్.పులిశేఖర్,డోన్ పట్టణ కార్యదర్శి బి. నారాయణ పాల్గొన్నారు.

విదేశీ విద్యా దీవెన అర్హులందరికీ వర్తింపజేయాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : విదేశీ విద్య దీవెన పథకాన్ని అర్హులైన పేద విద్యార్థులందరికీ లబ్ధి చేకూర్చాలని రాష్ట్ర ముస్లిం

మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్ అన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షకీల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ విదేశీ విద్య దీవెన పథకాన్ని అమలు పరచడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రస్తుత సంవత్సరంలో అమలు చేసినప్పటికీ అది కేవలం 213 మంది లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేయడం చాలా సిగ్గుచేటుగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో అర్హులైన బడుగు బలహీన పేద విద్యార్థులందరికీ ఈ పథకం లబ్ధి చేకూరేది అన్నారు. ఈ రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో కూడా విదేశీ విద్య దీవెన పథకాన్ని అర్హులైన ప్రతి విద్యార్థికి వర్తింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్ ముత్తు, లాయర్ జాకీర్ హుస్సేన్, రాజు, పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, మద్దిలేటి, వేణు, గిరి, బ్రహ్మ, జయన్న, పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బనగానపల్లె: బనగానపల్లె పట్టణం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని

బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థిని లతో హాస్టల్ లోని సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బాలికలకు బాత్‌రూం సౌకర్యం లేక ఆరుబయటే స్నానాలు చేస్తున్నాం అని ఎమ్మెల్యే దృష్టికి బాలికలు తీసుకొని పోవడంతో వెంటనే జిల్లా కలెక్టర్ కు హాస్టల్ వార్డెన్ వనజాక్షి మీద పిర్యాదు చేశారు. అలాగే టాయ్ లెట్స్ లలో నీరు రాకపోవడం,మెను ప్రకారం భోజనం,టిఫిన్ లు పెట్టకపో వడం,స్థానికంగా ఇక్కడ హాస్టల్ వార్డెన్ విధులు నిర్వర్తించకపోవడం కూడా ఎమ్మెల్యే దృష్టికి బాలికలు తీసుకు రావడంతో హాస్టల్ సిబ్బంది మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోనీ అన్ని హాస్టల్ లను తాను తరచూ ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుంది అని వీధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే మాత్రం తాను సహించే ప్రసక్తే ఉండదు అని కాబట్టి నియోజకవర్గం లోని అన్ని శాఖలకు చెందిన అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, కైవ ప్రతాప్ రెడ్డి,చెర్వుపల్లే పుల్లయ్య,అంబటి రవి కుమార్ రెడ్డి,ఎస్సై లు పాల్గొన్నారు.

పేద అమ్మాయి పెళ్లికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలకు చెందిన పేద అమ్మాయి పెళ్లికి మైనార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. నంద్యాలలో పేద అమ్మాయి పెళ్లికి కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, కాంగ్రెస్ అబ్దుల్లా, సౌదాగర్ సయ్యద్ అసుదుల్లా, ప్లంబర్ కరీముల్లా, బెండకాయల యూనిస్ సాదిక్‌లు వీరందరూ కలిసి దేవనగర్ చెందిన అమ్మాయి పెళ్లికి బియ్యం బస్తాలు, నగదు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. పేద మహిళలకు పెళ్లి కోసం సాయం చేయదానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : 82 రోజు గడపగడప మన

ప్రభుత్వం,మండలంలోని ఇందిరేశ్వరం గ్రామం నందు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నాయకులు, కార్యకర్తలతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి నవరత్న పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాజా మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,పువ్వాడి భాస్కర్, ఎంపీపీ తిరుపాలమ్మ,బాలస్వామి, నారాయణరెడ్డి సర్పంచ్, ఎంపీడీవో మోహన్ కుమార్,మండల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు,గ్రామం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఏపీ డి అన్వర్ బేగం సిబ్బందికి ఆదేశించారు. బుధవారం తర్తూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పథకం పనులను ఏపీడి అన్వర బేగం, ఎంపీడీవో మంజులవాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడి అన్వర బేగం మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ప్రతి ఒక్కరికి దినసరి వేతనం 257 వచ్చే విధంగా మార్కింగ్ ఇవ్వాలని టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లకు వారు సూచించారు. ఉపాధి వనుల వద్ద ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, కొలతల ప్రకారం పనులు చేయాలని కూలీలకు సూచించారు. అనంతరం తర్తూరు, పారమంచాల గ్రామాల లో చేపట్టిన అమృత సరోవర్ చెరువులను పరిశీలించి వాటి గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో గౌరీ బాయి, సి టి ఏ స్వాములు ,ఈసీ నజీర్ అహ్మద్, టెక్నికల్ అసిస్టెంట్ ముర్తు జావలి, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్ పాల్గొన్నారు.

ఈ కేవైసీ 25 నాటికి నమోదు చేయించుకోండి

విశాలాంధ్ర-రుద్రవరం : రబీ సీజన్లో రైతులు తమ పంటలకు ఈ కేవైసీ ఈనెల 25 నాటికి నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జ్యోతి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మందలూరు, ఎర్రగుడిదిన్నె, పేరూరు గ్రామాల లోని రైతు భరోసా కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులు సాగుచేసిన పంట పొలాల వద్దకు వెళ్లి పంటలను పరిశీలించారు. ఆమె వెంట ఆయా రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌లో వాహనాలు వేలం

విశాలాంధ్ర - పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడు లోని పోలీస్ స్టేషన్లో వివిధ కారణాలతో సీజ్ చేసిన ఏడు మోటర్ సైకిల్ వాహనాల ను ఆర్డీవో ఆదేశాల మేరకు బుధవారం వేలం పాట కార్యక్రమాన్ని ఎస్సై అశోక్ నిర్వహించారు. ఈ వేలం పాట తాసిల్దారు రత్న రాధిక, ఆత్మకూరు సిఐ సుబ్రహ్మణ్యం సమక్షంలో నిర్వహించారు, వేలంపాటలో అన్నీ ఆక్షన్ లో పోగా 7 మోటార్ సైకిల్స్ కు గాను మొత్తం పైన 1,11,668/- రూపాయలు రావడం జరిగింది అని ఎస్సై అశోక్ తెలిపారు.

ఎరువులు ఎక్కువ ధరకు అమ్మితే చర్యలు

విశాలాంధ్ర - వెలుగోడు : ఎరువులు, మందుల దుకాణాలలో ఎంఆర్పి ధరల కంటే ఎక్కువ ధరల కు అమ్మితే చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ అన్నారు. ఇంటర్నల్ స్క్వాడ్‌గా మండల వ్యవసాయాధికారిని శ్రీమతి సునీత ఆధ్వర్యంలో బుధవారం వెలుగోడు మండలం లోని వివిధ ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతులులేని రూ.4,15,000/-విలువైన ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేశారు. యూరియా ఎరువులను కృత్రిమ కొరత సృష్టించకూడదని డీలర్లకు తెలియజేశారు.

కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే చలో విజయవాడ

విశాలాంధ్ర - డోన్ : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. సుంకయ్య అన్నారు.మున్సిపల్ కార్మిక సమస్యల పరిష్కరించాలని ఆందోళనకు పోతున్న ఏఐటీయూసీ అబ్బాస్,రవి కుమార్ ను విడుదల చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు జరిగిన ధర్నాకు ఏఐటీయూసీ అధ్యక్షులు పుల్లయ్య అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా సుంకయ్య .లక్ష్మీనారాయణ,ఆర్. సుగుణమ్మలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక సమస్యలు ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలనే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా అటెండెన్స్ రోజుకి నాలుగు సార్లు వేయించుకోవాలని లేనిపక్షంలో వేతనం కట్ చేస్తామని చెప్పడం సరికాదన్నారు.విధుల నుంచి బహిష్కరిస్తామని కార్మికులను నిర్బంధంలో పెట్టేటువంటి మున్సిపల్ కార్మిక సమస్యల పరిష్కరించాలని ఆందోళనకు పోతున్న ఏఐటియుసి నాయకులను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. గత నెల 26వ తేదీ నుండి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న పరిష్కారం చేసే దిశలో ఎలాంటి చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టువంటి సందర్భంలో సమ్మె ఉధృతం చేయాల్సి వచ్చిందన్నారు. ఇచ్చిన ప్రధానమైన డిమాండ్స్ కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి, కనీస వేతనం 26,000 ఇచ్చి ,పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సచివాలయాలకు మున్సిపల్ కార్మికులను బదిలీల ఆపాలని, సమాన పనికి

సమాన వేతనం ఇవ్వాలన్నారు.మున్సిపల్ కార్మికులందరికీ ప్రమాద హెల్త్ కిడ్స్ ఇవ్వాలని అలాగే అందరికీ ఇంటి స్థలం ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ,హెల్త్ కార్డు ఇవ్వాలని కార్మిక కుటుంబానికి ఉచిత వైద్య విద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . అనంతరం పట్టణ సిఐ అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బి. నారాయణ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ నాయకురాలు ఎస్తేరమ్మ ,ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు అన్వర్, వెంకటేష్ గౌడ్ ,శ్రీరాములు హమాలిన నాయకులు భాస్కర్, కృష్ణ ,చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు మౌలాలి ,రాజు, శ్రీనివాసులు, లక్ష్మీదేవి మహిళా సమైక్య నాయకురాలు లక్ష్మీదేవి మున్సిపల్ యూనియన్ నాయకులు చంద్ర, యేహాన్, మాలతి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

1.7 ఎకరాలలో 40 రకాల పంటలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చక్రవర్తులపల్లె గ్రామానికి చెందిన జయరామిరెడ్డి, భవాని దంపతులిద్దరూ రైతులు కావడంతో అంతర పంటలు, జీవ వైవిధ్య పంటలు సాగు చేస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్నారు. మహిళా రైతు భవాని గ్రామంలో 1.7 ఎకరాల్లో 40 రకాల పంటల సాగు చేసి ఏటా రూ.4 లక్షల మేర ఆదాయం గడిస్తున్నారు. సొంతంగానే కషాయాలను తయారు చేస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.భవాని 1.7 ఎకరాల్లో పదేళ్ల క్రితం నిమ్మ సాగు చేశారు. నాలుగేళ్లుగా ప్రధాన పంటగా ఉంచి, సీజన్ ను బట్టి అంతర పంటలుగా బొప్పాయి, అరటి, మామిడి, సపోటా, టేకు, నువ్వులు, అలసంద, బెండ, వంగ, మిరప, ఆకుకూరలు, జామ, చెరకు, మటిక, కాకర, బీర, సొర పండిస్తున్నారు. ఎర్ర పంటలుగా బంతి పూలు, ఆముదం, మెక్సికన్ పొద్దుతిరుగుడు, కాస్మోస్ ఫ్లవర్ సాగు చేస్తున్నారు. బార్డర్ క్రాప్ కొలంబో రకం కంది పంటను సాగు చేస్తున్నారు.రూ.30 వేలు పెట్టుబడి.. రూ.1.27 లక్షల రాబడి... భవాని (ఆదర్శ మహిళా రైతు) నిమ్మ

సాగుకు పశువుల ఎరువు, ఘన, ద్రవ జీవామృతం, వేప, నిమ్మరసం, కోడిగుడ్లు, దశపర్ని నీమాస్త్రం, కషాయాలను వాడారు. రూ.25 వేలు ఖర్చు చేసి 80 బస్తాల దిగుబడితో బస్తా రూ.1,100 చొప్పున రూ.88 వేలు సాధిం చారు. అంతర పంట సాగుకు రూ.5 వేల పెట్టుబడితో రూ. 19,500 ఆదా యం పొందారు. కూరగాయలకు రూ.4 వేలు, జామకు రూ.2 వేలు, పసుపు నకు రూ.3 వేలు, ఎర్ర పంటలకు రూ.2500 రాబడి వచ్చింది. బార్డర్ క్రాప్ కందికి రూ.8 వేలు వచ్చాయి. ఖరీఫ్ లోనే రూ.1.27 లక్షలు ఆదాయం ఆర్జిస్తున్నారు. ప్రధానపంటకు సేంద్రియ ఎరువులు వాడుతుండటంతో అంతర పంటలకు పెద్దగా పెట్టుబడి అవసరముండదని భవాని పేర్కొన్నారు.

బాలికల జూనియర్ కళాశాల ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు నూతనంగా నిర్మించిన 12 గదులను దాదాపు మూడు కోట్ల రూపాయలతో ఆర్డిటి సంస్థవారి సహకారంతో నేడు ఆర్డిటి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మంచో ఫెర్రర్, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకురావడంతో ఎమ్మెల్యే వెంటనే ఆర్డిటి సంస్థ వారిని కళాశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్ప రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీ పక్కన ఉన్న ప్రభుత్వ బాలికల కళాశాలకు వెళ్ళినప్పుడు కళాశాల చాలా దుర్భర స్థితిలో ఉండేదన్నారు. ఎలాగైనా కళాశాలను మార్చాలన్న తపనతో ఆర్డిటి సంస్థ వారితో మాట్లాడి కళాశాల అధ్యాపకులను అనంతపురం పంపించడం జరిగిందన్నారు. ఆర్డిటి సంస్థ వారు, పట్టణ ప్రముఖులు మొత్తం కలిపి దాదాపు మూడు కోట్ల రూపాయలను అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేశారన్నారు. అలాగే నంద్యాల పట్టణంలోని ఒకటో వార్డు

పివి నగర్ నందు ఆర్డిటి సౌకర్యంతో 120 గృహాలను నిర్మించడానికి ముందుకు వచ్చారని వారికి నంద్యాల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ప్రాజెక్ట్ డైరెక్టర్ మంచో ఫెరర్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చెర్ పర్సన్ మబున్నీసా, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, శశికళ రెడ్డి, కళాశాల ప్రిన్స్ పల్ సోమశేకరప్ప, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సునీత, సహకరించిన దాతలు, వైసీపీ నాయకులు, కళశాల ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

అహెూబిలం బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : 108 వైష్ణవ దివ్యదేశములలో క్షేత్ర రాజముగా వెలుగొందుతున్న

అహెూబిల క్షేత్రంలో ఈనెల 24 నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలను అన్నిశాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అహెూబిలం బ్రహ్మోత్సవాల పై ఆర్డీఓ శ్రీనివాసులు, ఆళ్లగడ్డ డీఎస్పీ సుధాకరరెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎగువ, దిగువ అహెూబిల క్షేత్రాలలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని కోరారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలన్నారు. ప్రధానంగా పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్తు, రవాణా, టాయిలెట్స్ సౌకర్యాలు భక్తులకు అందుబాటులో ఉండాలన్నారు. బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రయాణికులు, భక్తులు అక్కడే బస్సులు దిగి, ఎక్కేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ అహెూబిలం మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని గత సంవత్సరం తరహాలోనే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ తాసిల్దార్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి పతనం తప్పదు

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : మండల పరిధిలోని

రంగాపురం గ్రామంలో బుధవారం టీడీపీ మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎక్కడ చూసినా నిరుద్యోగ సమస్య,ప్రవాహంలా మద్యం అమ్మ కాలు,ఇసుక సమస్యలు,నిత్యావసర ధరలు పెరుగుదల, గిట్టుబాటు ధరలు, రాజధాని రాజకీయాలు,వంటి ఎన్నో సమస్యలు ప్రభుత్వం గాలికొదిలేసి,కక్ష సాధింపు చర్యలు తప్ప,ఎలాంటి అభివృద్ధి లేదని,చిరకు విసిగి చెందిన ప్రజలు ఇదేం ఖర్మ అంటున్నారని ఎద్దేవా చేశారు.రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితే,ప్రజాస్వామ్యం బ్రతకదని ప్రజలు రాబోయే ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి ఓటేసి,ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్అంజి,లోడ్డ శేఖర్, జాకీర్, మధు పాల్గొన్నారు.

న్యూక్లిస్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - నంద్యాల : జేఈఈ మెయిన్స్ 2023 ఫలితాలలో న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా సాతేశ్వర్ యాదవ్ ఆల్ ఇండియా స్థాయిలో 99.30 సాధించాడు. గాయత్రి అనే విద్యార్థిని 94.3 సాధించారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మురలీధర్ రెడ్డి మాట్లాడుతూ లక్షలాది రూపాయల ఫీజులు చెల్లించి దూరప్రాంత విద్యా సంస్థలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా న్యూక్లియస్ కాలేజ్ వారు జేఈఈ, నీట్ శిక్షణలో అపారమైన అనుభవం గల అధ్యాపకుల చేత శిక్షణను అందిస్తున్నారని ఈ అద్భుత ఫలితాలు దానికి నిదర్శనమని తెలియజేశారు. 2022లో న్యూక్లియస్ కాలేజ్ విద్యార్థులు ముగ్గురు మెడిసిన్ సీట్లు సాధించారని, మహిరా, మహమ్మద్ అనీష్ అనే విద్యార్థులు శాంతిరాం మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. వీరితోపాటు మనీషా బాయ్ అనే విద్యార్థిని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్, తిరుపతిలో ఎంబిబిఎస్ సీట్లు సాధించిందన్నారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రతి

సంవత్సరం అత్యుత్తమ జాతీయ స్థాయి ర్యాంకులను సాధించడం న్యూక్లియస్ కు సంప్రదాయంగా మారిందని, భవిష్యత్తులో న్యూక్లియస్ మరింత ఎక్కువమంది ఐఐటిఎన్ లను నంద్యాల నుంచి తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి .శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

మైనింగ్ వ్యాపారి దారుణ హత్య

- పిడి బాగులతో హతమార్చిన దుండగులు

విశాలాంధ్ర-ప్యాపిలి : మండల పరిధిలోని బుధవారం బావిపల్లె క్రాస్ రోడ్డు వద్ద లద్దగిరి శ్రీనివాసరావు(52) పట్టపగలే పిడి బాకులతో గొంతు కోసి గుర్తుతెలియని దుండగులు హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది.

తన ద్విచక్ర వాహనం పై హుస్సేనాపురం గ్రామానికి పని నిమిత్తం వెళ్లి తిరిగి తన గ్రామానికి కొచ్చెరువుకు వస్తుండగా మార్గమధ్యంలో బావిపల్లి క్రాస్ రోడ్డుకు రాగానే పట్టపగలే నడిరోడ్డుపై దుండగులు పిడిబాకులతో గొంతు కోసి హత్య చేశారు. ఈ విషయం తెలుసుకొని డిఎస్పి శ్రీనివాసరెడ్డి, సిఐ శ్రీరాములు హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. హత్యకు కారణం మైనింగ్ వ్యాపారమే అని తెలుస్తుంది. మండలంలో పట్టపగలే హత్య జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : గోరుకల్లు రిజర్వాయర్ నుండి చేపట్టిన వాటర్ గ్రిడ్ పథకం నియోజకవర్గానికి రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారుగా రూ. 330 కోట్ల రూపాయల వ్యయంతో పైపులైను ద్వారా మన డోన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు అందులో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీతో పాటు మొత్తం 133 గ్రామాలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని మనం తొందర్లోనే పొందబోతున్నామని బుధవారం నీటి ప్రాజెక్టును పరిశీలించిన చైర్మన్ చలం రెడ్డి అన్నారు. వాటర్ గ్రిడ్ ను బేతంచర్ల నగర పంచాయతీ కి,డోన్ వాటర్ గ్రిడ్ను అనుసంధిస్తూ సమగ్ర నీటి పథకము ఏర్పాటు చేయుటకు అమృత 2.0 ద్వారా రూ.45 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల అయ్యాయన్నారు. వాటర్ స్టోరేజ్ ట్యాంకులు,వాటి స్థలాలను పరిశీలన పనులను మున్సిపల్ చైర్మన్ సి.హెచ్. చలం రెడ్డి తో పాటు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు,హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్ఈ శ్రీనాథ్ రెడ్డి,ఈఈ చంద్రమోహన్ రావు,మున్సిపల్ ఏఈ సురేష్‌బాబు ఉన్నారు.

విద్యా విధానంలో మార్గదర్శకుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : భారతదేశంలో విద్యా విధానంలో భారత స్వాతంత్ర సమరయోధుడు జాకీర్ హుస్సేన్ మార్గదర్శకుడని ప్రైవేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష అన్నారు. పట్టణంలోని విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల లో కరస్పాండెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ డాక్టర్ జాకీర్ హుస్సేన్ ప్రముఖ స్వాతంత్ర యోధుడిగా గాంధీజీతో చేతులు కలిపి బ్రిటిష్ వారిని ఎదిరించేందుకు బేసిక్ విద్య అవసరమని చాటిచెప్పి భారతదేశంలో విద్యా విధానంలో మార్గదర్శకుడిగా ఖ్యాతి పొందారన్నారు . విద్యా విధానంలో సంస్కరణలకు ఎనలేని కృషి చేశారన్నారు. నేటి విద్యార్థులకు, భావితరాలకు ఆయన జీవిత చరిత్ర ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, రవి పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాల్లో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనుల్లో పాల్గొని ఉపాధి పొందాలని ఏపీడీ సాంబశివరావు తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో చెంచులకు ఉపాధి పనులపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక కాలనీలో జాబ్కార్డు కలిగి ఉపాధి పనులకు వెళ్ళకుండ ఉన్న వారికి పనులపై అవగాహన కల్పించారు. వందరోజులు ఉపాధి పనుల్లో పాల్గొని ఉపాధి పొందాలని సూచించారు. ఉపాధి పథకం ద్వారా కూలీలకు మంచి లబ్ది చేకూరుతుందని వివరించారు. ఉపాధి పథకం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీవో నిర్మల,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనుల ద్రోహి ఎస్టీ కమిషన్ చైర్మన్

విశాలాంధ్ర - నంద్యాల : గిరిజనులకు నష్టం కలిగించే జీవో నెం.52 పై ఇప్పటివరకు స్పందించని ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు గిరిజన ద్రోహి అని 20వ వార్డు వైసీపీ కౌన్సిలర్ మానిపాటి మురళి అన్నారు. ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం ఎస్టీ కమిషనర్ చైర్మన్ కుంభ రవిబాబుకు సమ్మతమా లేక వ్యతిరేకమా తేల్చి చెప్పాలన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జిల్లా గిరిజన నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మురళి మాట్లాడుతూ గిరిజనులకు న్యాయం చేయలేని ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెం.52, ఏకసభ్య కమిషన్ పై స్పందించని ఉపముఖ్య మంత్రి,గిరిజన శాఖ మంత్రి రాజన్న దొర, ఎస్టీ ఎం.పీ, ఎమ్మెల్యేలు రాజీనా మా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పర్యటిస్తున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు పర్యటనలపై కాకుండా, జీవో నెంబర్ 52ను రద్దు చేసే దిశగా కృషి చేయాలన్నారు. రాజకీయాల కోసం, అధికార దాహం కోసం గిరిజనులను మభ్య పెడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి ఉండబోదన్నారు. జీవో నెం. 52 కు, ఏకసభ్య కమిషన్‌కు వ్యతిరేకంగా జిల్లా గిరిజన నాయకులతో కలిసి త్వరలో శ్రీశైలం నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేపట్టబోతున్నట్టు తెలిపారు. న్యాయవాది మానిపాటి రామకృష్ణ, ఎవివైఎస్ఎస్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు పెనుగొండ నాగార్జున, మేడసారి వెంకటరాముడు, నాసరి నాగరాజు, వై సుంకన్న, కాలింగిరి పెద్దఎల్లయ్య, పోల సాలన్న, సురసుర లింగన్న, సుబ్బరాయుడు, రమణ, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర- నందికొట్కూరు : వైసీపీ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బుధవారం పట్టణంలోని పురపాలక పరిధిలోని నాలుగవ సచివాలయం గాంధీనగర్ పరిధిలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం అధికారతో కలిసి ఎమ్మెల్యే ఆర్థర్ పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకుర్మియా, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, రెండవ వార్డు కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, నందికొట్కూరు సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉషనయ్య, మునిసిపల్ కమిషనర్ కిషోర్, తమ్మడపల్లి విక్టర్, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వనిజ, డిప్యూటీ తాసిల్దార్ పద్మావతి, అర్బన్ సీఐ విజయభాస్కర్, ఎస్సీ, ఎస్ టి, మానిటరింగ్ కమిటీ సభ్యులు దిలీప్ రాజు, బిజినవేముల మహేష్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 09, ఫిబ్రవరి 2023

రేషన్ బియ్యం డోర్ డెలివరీ చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ : రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని దిద్ది చేను కొట్టాల కాలనీ వాసులకు డోర్ డెలివరీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్,పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ విష్ణు ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక వైపు పేదలు నివాసం ఉండే దిద్ది చేను కొట్టాల కాలనీలో 150కుటుంబాలు నివాసం ఉంటు న్నాయని, అయి తే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే రేషన్ బియ్యం డోర్ డెలివరీ వాహనం కాలనీకి రాకపోవడంతో, పేద ప్రజలకు రేషన్ బియ్యంతో పాటు నిత్యా వసర సరుకులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రతినెల క్రమం తప్పకుండా దిద్ది చేను కొట్టాల కాలనీకి రేషన్ బియ్యం వాహనం ద్వారా డోర్ డెలివరీ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, తిమ్మయ్య, కృష్ణయ్య, శాఖా కార్యదర్శి రవి, కొత్తపల్లి, పంది కోన, పెద్దహుల్తి శాఖ కార్యదర్శులు గిడ్డయ్య గౌడ్, జోహారా పురం కాశి, రాజప్ప, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, మాదన్న, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

మండలంలో 80% భూసర్వే పూర్తి

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్నటువంటి భూ సర్వే పనులు 80 శాతం వరకు పూర్తి అయినట్లు మండల తహశీల్దార్ శివశంకర్ నాయక్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండల పరిధిలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో జరుగుతున్నటువంటి ఫీల్డ్ ప్యూరీఫికేషన్ భాగంగా ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ లో భాగంగా బ్రాహ్మణదొడ్డి గ్రామానికి సంబంధించిన సర్వే నంబర్లను శివశంకర్ నాయక్ పరిశీలించారు. అనంతరం ఆయన రైతుల నుద్దేశించి మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్నటువంటి భూ సర్వే అంతా కలిపి 80 శాతం వరకు సర్వే పూర్తి అయిందని మిగతా సర్వేను కూడా రెండు మూడు రోజులలో కచ్చితంగా పూర్తి చేయవలసిందిగా తహశీల్దార్ విఆర్వోలను మరియు విఎస్ లను ఆదేశించారు. తహశీల్దార్ తో పాటు సి.బెళగల్ వీఆర్వో శేఖర్, కొత్తకోట వీఆర్ఓగౌరీ, బ్రాహ్మణ దొడ్డి విఆర్వో జాకీర్ ఆయా గ్రామాలవియస్‌లు వీఏఓలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర, పెద్దకడబూరు : సీపీఐ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని కఠిన చర్యలు తప్పవని ఏఐకెఎస్ తాలూకా కార్యదర్శి ఆంజనేయ, సీపీఐ పార్టీ సభ్యులు రాజు, శాఖ కార్యదర్శి సర్దాజ్ పటేల్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని సీపీఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో గతంలో సర్వేనెంబర్ 175/బి, 174/1 లలో లక్ష్మన్న, రమేష్ అనే వ్యక్తికి భూ వివాదాలు ఉన్నాయన్నారు. దీంతో వారు సీపీఐని ఆశ్రయించగా సమస్యపై తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు ఆ భూమిపైన వివాదాలు ఉన్నాయని అప్పట్లో ఆర్డీఓ తహశీల్దార్ కు ఫోన్ చేసి రెడ్ మార్క్ పెట్టడం జరిగిందన్నారు. రమేష్ అనే వ్యక్తి లక్ష్మన్న 13 ఎకరాలు ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు పొందారని, పట్టాలు రద్దు చేసి భూమిలేని నిరుపేదలకే దక్కాలని రమేష్ చెప్పడంతో పార్టీ జోక్యం చేసుకొని భూ పోరాటం చేయడం జరిగిందన్నారు. ఇంతలోనే లక్ష్మన్న ,రమేష్ తో డబ్బులు ఒప్పందం చేసుకొని సమస్య పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లగా ఇది కోర్టులో ఉందని చెప్పడంతో రమేష్‌కు ఏం చేయాలో తెలియక మా నాయకునిపై డబ్బులు ఇచ్చానని అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇది కేవలం భూ పోరాటాన్ని ఆపడానికే నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమి పేదలకు చెందే వరకు వెనక్కి తగ్గేదే లేదని, తమ ప్రాణాలను అడ్డు పెట్టైనా పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఇప్పటికైనా నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలని లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్, తిక్కన్న, డోలు హనుమంతు, నర్సింహులు, ముద్ద రంగప్ప, నాగేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాదారు పాస్ బుక్కు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-వెల్దుర్తి : వెల్దుర్తి మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ భూమి పేద రైతు సాగులో ఉన్న రైతులకు పట్టాదారు పాస్ బుక్కు, డి పట్టా పంపిణీ చేయాలని వెల్దుర్తి సిపిఐ కార్యాలయంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూన్న సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి. కృష్ణ. జిల్లా సమితి సభ్యులు బి రాజు మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే భాగంగా రైతులు ఎవరైతే సాగులో ఉంటారో వాళ్లను గుర్తించి ఖచ్చితంగా ప్రభుత్వము పట్టాదారు పాస్ బుక్కు డి పట్టా ఆన్లైన్లో రైతుల పేర్లు గుర్తించాలని సిపిఐ పార్టీగా రైతుల పక్షాన ఎర్రజెండా పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటాదని వారన్నారు గ్రామాల్లో గొడవలు లేకుండా సమగ్ర భూ సర్వే చేయించి రాజకీయ నాయకులకు వత్తులకు తలంచకుండగా నిజమైన.సమగ్ర భూ సర్వే చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు ఆటో యూనియన్ సీనియర్ నాయకులు శివప్రసాద్ సిపిఐ నాయకులు ఎల్లప్ప, శ్రీరామ్ పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద : ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాలను విద్యార్థులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎండిఓ దాస నాయక్ కోరారు.హొళగుందలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆధార్ కేంద్రంలో విద్యార్థుల డేట్ అఫ్ బర్తు పేర్లు అడ్రస్‌లు సరి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆధార్ కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని చిన్న హ్యా ట కు కొత్త ఆధార్ కేంద్రం మంజూరు కోసం ప్రతిపాదించామని స్పష్టం చేశారు .ఆధార్ కేంద్రాల్లో వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో మండల అభివృద్ధి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో పెద్ద కడబూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ శ్రీవిద్య స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ వెంకట రమణప్ప ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ప్రజాప్రతినిధులు పెద్దకడబూరు మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా పని చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. హనుమాపురం ఎంపీటీసీ నరవ శశిరేఖ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని, పారిశుద్ధ్యం నెలకొల్పేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తొలగించడానికి కారణాలు ఏమిటని సంబంధిత అధికారిని ప్రశ్నించారు. తక్షణమే పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి వరప్రసాద్, పంచాయతీ రాజ్ ఏఈ మల్లయ్య .వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీలు పరమేష్ గౌడ్, ఇర్ఫాన్ దేశాయ్ , కో ఆప్షన్ సభ్యులు షేర్ ఖాన్ పటేల్, సీడీపీఓ నిర్మలాదేవి, ఏఈలు సాయికుమార్, నాగేంద్రం, వార్డెన్ వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దస్తగిరి తాత ఉరుసు

విశాలాంధ్ర-ఆస్పరి : మండల పరిధిలోనే ములుగుందం గ్రామంలో కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ దస్తగిరి తాత ఉరుసు మహోత్సవాన్ని బుధవారం ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారి అశ్వాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అశ్వానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, పిండి వంటలు తినిపించి మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీని వాసులు దర్గాను సందర్శించి తాత సమాధికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. దర్గా పూజారులు, మునిమనుమలు రహీం తుల్లా, దర్గా కమిటీ మెంబర్లు వెంకట్ రెడ్డి, కృష్ణమూర్తి, నర్సిరెడ్డి, వడ్లవెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ అనారోగ్యంతో మృతి

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : మండల కేంద్రమైన కొలిమిగుండ్లకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ పిడతల కంబగిరి (50) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. బనగానపల్లి ఆర్టీసీ డిపో నందు కొన్ని సంవత్సరాలుగా బస్సు డ్రైవర్ విధులు నిర్వహిస్తూ సేవలందిస్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన కంబగిరి కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

ఆటో బోల్తా ...ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం గ్రామ సమీపంలో బుధవారం ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆటోడ్రైవర్ సురేష్ అనంతపురం నుండి బనగానపల్లెకు వెళ్తుండగా మార్గమధ్యలోని బెలుం గ్రామ సమీపంలో అక్కదేవతల గుడి ఎదురుగా మలుపు వద్ద కుక్క అడ్డుగా రావడంతో ఆటో బోల్తా పడ్డది. ఘటనలో ఆటో డ్రైవర్ సురేష్ బెలుం గ్రామానికి చెందిన చంద్రశేఖర రావు, విజయమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 డ్రైవర్ పవన్ గోపాల్ తెలిపారు.

తాయిలాలతో ఉపాధ్యాయులు, పట్టభద్రులను కొనలేరు

విశాలాంధ్ర-పత్తికొండ : ఉపాధ్యాయ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థి యం.వి.రామచంద్రారెడ్డి మరియు వెన్నపూస రవీంద్రారెడ్డి గిఫ్ట్ బాక్స్ లు,తాయిలాలు పంపిణీ చేస్తున్నారని,అధికార బలం,తాయిలాల తో ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఆత్మ గౌరవాన్ని వెలకట్టి కొనలేరనీ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీరాములు గౌడ్,కారుమంచి లు విమర్శించారు. బుధవారం పత్తికొండ లో వివిధ కళాశాలలు, పాఠశాలలు తిరిగి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్య సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాయిలాలను,గిఫ్ట్ బాక్స్ లను తిరస్కరించిన విషయంపై ఉపాధ్యాయుల కు అంకితభావం ఉందని అభినందిచారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఉపాధ్యా యుల,పట్టభద్రుల ఓట్లను కొంటాం, బోగస్ ఓట్లతో గెలుస్తామని విర్రవిగితే తగిన బుద్ధి చెబుతామని,ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రభుత్వ అభ్యర్థులను ఓడించి గుణపాఠం చెప్పేందుకు ఉపాధ్యాయులు,పట్టభద్రులుఅందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తున్న వామపక్ష భావజాల అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గిఫ్ట్ లు, తాయిలాలు విషయమై త్వరలోనే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు అల్తాఫ్, బీసన్న,జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి నజీర్,నాయకులు శివ,రవి, హరి, పాల్గొన్నారు.

సచివాలయాలను సందర్శించిన డివిజనల్ అధికారి

విశాలాంధ్ర-సి.బెళగల్ : బుధవారం డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి కొత్తకోట, ఈర్ల దిన్నె, ముడుమాల గ్రామాల్లోని సచివాలయాలను ఆయన సందర్శించి అనంతరం సచివాలయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల వాలంటరీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల గురించి రివ్యూ చేయడం జరిగింది. అదేవిధంగా సస్టైన్ డెవలప్మెంట్,గోల్స్ సుస్థిర అభివృద్ధి తదితర లక్ష్యాలను గురించి వారికి తెలియజేస్తూ వాటిని వెల్ఫేర్ అసిస్టెంట్స్ త్వరగా పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డితో పాటు సి.బెళగల్ మండల ఈఓఆర్డి సందీప్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యం..!

విశాలాంధ్ర - చిప్పగిరి : గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామ అభివృద్ధి కోసం శ్రమించడం జరుగుతుందని కుందన గుర్తి గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుందన గుర్తి గ్రామం నందు గత 15 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న డ్రైనేజీ కాలువని శుభ్రం చేయించి వాడుకలోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రధాన వీధులని పరిశుభ్రంగా ఉంచినప్పుడే గ్రామ అభివృద్ధికి సాధ్యమవుతుందని ఇందుకుగాను గ్రామ ప్రజలు కూడా సహకరించాలన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్త కుండా ఎప్పటికప్పుడు తెలుసుకొని సమస్యలు పరిష్కరించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - పత్తికొండ : విద్యతోనే విద్యార్థుల కు మంచి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువే మూలం అని పదవ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు విద్యార్థులకు సూచించారు.పత్తికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివించడం జరుగుతుందని, దానిని విద్యార్థులు గుర్తించుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా మంచి మార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో వారు సాధించే లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా కృషి చేయాలన్నారు. ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా ఉన్నత లక్ష్యాలు సాధించేం దుకు గాను ఉపాధ్యాయులు ఒక ప్రణాళిక రూపొందించి శిక్షణ ఇస్తారన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను మార్చి 1వ తేది నుంచి సా.5గం.ల నుంచి రా.8.గం.ల వరకు విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమకంటే ఉన్నతంగా చదువుతున్న విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారి స్థాయికి చేరుకునేలా ప్రయత్నించాలన్నారు. ముఖ్యంగా అబ్బాయిలు ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకుండా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చూపిన మార్గంలో నడవాలన్నారు. అలాగే విద్యార్థినిలు కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత అవ్వడం వల్ల సమాజం ఉన్నత స్థాయికి వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదే విధంగా విద్యార్థి దశలో పదవ తరగతి అనేది చాలా కీలకమైనది, దానిని అధిగమించడంతో ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఉంటుందని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, మోటివేషనల్ స్పీకర్ రంగబాబు, ఎస్ఎస్ఏ పిఓ వేణుగోపాల్, తహశీల్దార్ విష్ణుప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మస్తాన్ వలీ, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో నగరం ప్రగతి పథం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో కర్నూలు ప్రగతి పథంలో నడుస్తుందని నగర పాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ పరిధిలోని 4 వార్డుల్లో రూ.1.16 కోట్ల నగర పాలక సాధారణ నిధులతో వివిధ అభివృద్ధి పనులకు మేయర్, ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో ఆధునికరించిన నాలుగు పార్కులను పునఃప్రారంభించారు. రూ.9.70 లక్షలతో 31వ వార్డు సాయినగర్ పార్కు, రూ.6 లక్షలతో 29వ వార్డు వివేక్ నగర్ పార్కు, రూ.8 లక్షలతో కస్తూరి నగర్ పార్కు, రూ.9.60 లక్షలతో 37వ వార్డు ఆదిత్య నగర్ పార్కుల్లో ఆధునికరించిన పనులను మేయర్, ఎమ్మెల్యే పునఃప్రారంభించారు. అదే విధంగా 36వ వార్డులో డ్రైవర్స్ కాలనీలో రూ.33 లక్షలతో డబ్ల్యూ.బి.యం. రోడ్డు నిర్మాణానికి, అలాగే రూ.50 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో రాజీవ్ గృహ కల్పలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. మేయర్, ఎమ్మెల్యే లు మాట్లా డుతూ నగరంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెల కోల్పేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాలకవర్గం వచ్చాక నగరంలో రూ.117 కోట్లతో 757 రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో ఇప్పటికే 388 పనులు దిగ్విజయంగా పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు వివిధ దశల్లో శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఒక ప్రణాళికాబ ద్ధంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని, అందరి సహకారంతోనే నగరం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. డిప్యూటీ సిద్దారెడ్డి రేణుక, కార్పొరే టర్లు సంగాల సుదర్శన్ రెడ్డి, గాజుల శ్వేత రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, అయిషా సిద్దిఖా, నారాయణ రెడ్డి, జయ రాముడు, లక్ష్మికాంత రెడ్డి, ఎం.ఈ. షాకిర్, డి.ఈ.ఈ. రాజశేఖర్, ఏ.ఈ. కృష్ణలత, హార్టి కల్చర్ ఏడి సుజాత, నాయకులు శ్రీధర్ రెడ్డి, బాలచంద్ర రెడ్డి సాయి పాల్గొన్నారు.

భూమికోసం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని సులువాయి గ్రామానికి చెందిన మహిళా రైతు దేవమ్మ వారి కుటుంబ సభ్యులు బుధవారం భూమి కోసం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు .మహిళా రైతు దేవమ్మ విలేకరులతో మాట్లాడుతూ తాము సాగులో ఉన్న భూమిని ఇతరులకు రెవెన్యూ అధికారులు పాస్ పుస్తకాలు చేసి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. తాము సాగులో ఉన్న భూమికి పట్టా పాసుబుక్ ,ఆన్లైన్,అడంగల్ చేయాలంటూ గత ఆరు నెలల నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తమ భూమి తమకు అందించాలని అలాగే పాస్ పుస్తకాలు,అడంగల్ తమ పేరిట చేయాలని అంతవరకు ఆందోళన విరమించుకోనని హెచ్చరించారు .రెవెన్యూ అధికారులకు ఇతరుల పేరిట పాస్ పుస్తకాలు ఆన్లైన్ అడంగల్ చేశారని వాపోయారు. తమ భూమిని తన పేరిట పాస్ పుస్తకాలు,ఆన్లైన్,అడంగల్ చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న మహిళా రైతు దేవమ్మకు మండల రైతు సంఘం అధ్యక్షుడు లింగంపల్లి వెంకటేష్ మద్దతు పలికారు. రైతు సంఘం లింగంపల్లి వెంకటేష్ మాట్లాడుతూ మహిళా రైతు దేవమ్మకు అన్యాయం జరిగిందని ,ఆమె పేరుతో ఉన్న పొలాన్ని రెవెన్యూ అధికారులు ఇతరులపేరుట చేసి ఇబ్బంది పెట్టడం సరి కాదన్నారు . భూ వివాదం కోర్టులో ఉన్నందున తాము జోక్యం చేసుకోలేమని కోర్టులో భూ వివాదం పరిష్కారం అయిన తర్వాత చర్యలు తీసుకుంటామని అంతవరకు ఏమి చేయలేమని రెవిన్యూ అధికారులు అంటున్నారు. దేవమ్మకు ఉన్న భూమి యధావిధిగా ఉన్నదని ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు.

నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై,అదాని కంపెనీలలో ఆర్థిక అవకతవకలకు నిరసనగా సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఫిబ్రవరి 10న జిల్లావ్యాప్తంగా అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల ముందు నిరసనలు తెలియజేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య బుధవారం ఒక పత్రికాప్రకటనలో తెలియజేశారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి, జిల్లాకు తీరని అన్యాయం జరిగిందని, విభజన చట్టంలో పేర్కొన్న రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ క్రింద నిధులు, విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్‌కు జిల్లాకు నిధులు కేటాయించకపోవడం దారుణమనీ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు నిధులు తగ్గించడం, వ్యవసాయ రంగానికి రసాయనక ఎరువులు, యూరియా పై ఇస్తున్న సబ్సిడీలు తగ్గించడం, చూస్తుంటే కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపదను ప్రధాని నరేంద్ర మోడీ దోచిపెడుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌతంఅదాని కంపెనీలలో జరుగుతున్న ఆర్థిక అవకతవకలను, అక్రమాలను హిండెన్బర్గ్ నివేదిక బయట పెట్టిందని, అతి తక్కువ సమయంలో అదాని కుబేరుల టాప్ టెన్ జాబితాలో చోటు దక్కిందని అతని ఆస్తులపై న్యాయ విచారణ జరిపి ఆస్తులను జప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగ,కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు : కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గత 18 నుండి 20 సంవత్సరాలుగా పనిచేసిన 107 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులను అన్యాయంగా తొలగించారని తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని 314 రోజు నేడు కలెక్టర్ జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప సీనియర్ నాయకులు ఎస్ మనోహర్ మాణిక్యం నగర ఉప కార్యదర్శి రామాంజనేయులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలగించారని ఆధ్వర్యంలో గత 11నెలలుగా 314 రోజులుగా ప్రజాస్వామ్యబద్ధంగా రిలే నిరాహార దీక్షలు ఆందోళనలు చేస్తున్న ఇప్పటివరకు తొలగించిన ఉద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమైన విషయమని వారు ఆవేదన చెందారు. ఈ ధర్నా కార్యక్రమంలో వేణుగోపాలు లక్ష్మన్న పోలయ్య శీను విజయలక్ష్మి, ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర ఆస్పరి : మండల పరిధిలోనే హలిగేర గ్రామంలో వివాదా

స్పద స్థలాన్ని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. వివరాల మేరకు.. హలిగేర గ్రామానికి చెందిన మల్లికార్జున తన ఇంటి స్థలం వివాదంపై హైకోర్టులో ఇంజక్షన్ ఆర్డర్లు తీసుకురావడం జరిగింది. అయినప్పటికీ మల్లికార్జునకు చెందిన సొంత ఇంటి స్థలంలో ఉన్న గుడిసెను తొలగించి, అధికార పార్టీ నాయకుల అండదండలతో మండల అధికారులు, పంచాయితీ అధికారులు పైప్ లైన్ పనులను చేయించారు. ఈ విషయాన్ని మల్లికార్జున హైకోర్టులో అధికారులను ముద్దాయిలు చేస్తూ కోర్టులో కోర్టు ధిక్కరణ కింద కేసు వేయడం జరిగింది. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు, డిపిఓ నాగరాజు నాయుడు లు గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో వివాద స్థలాన్ని పరిశీలించి, రెవెన్యూ, పంచాయితీ అధికారులతో వివరాలు ఆరాతీశారు. ఈనెల 15వ తేదీన సమగ్ర నివేదికలు తయారుచేసి హైకోర్టుకు సమర్పిస్తున్నట్లు సమాచారం. పత్తికొండ ఆర్డిఓ మోహన్దాస్, ఆదోని డీఎల్పిఓ శ్రీకాంత్ చౌదరి, తాసిల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో రాధ, ఈఓఆర్డి సూర్య నరసింహారెడ్డి, వివిధ మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.

లే... నాన్న ఇంటికి వెళదాం

విశాలాంధ్ర-రుద్రవరం : పిల్లలు తప్పటడుగులు వేసినా, తప్పులు చేసినా వారిని సరిదైన మార్గంలో నడిపిస్తూ వారికి మంచి మాటలు బోధిస్తూ మంచి పిల్లలుగా తల్లి దండ్రులు తమ బాధ్యతగా పిల్లల భారాన్ని తమ భుజాన వేసుకోవడం సహజం. కానీ ఇందుకు

విరుద్ధంగా కన్న తండ్రులే తప్పదాగి నడి రోడ్డులో పడిపోతున్న వారిని వారి కన్న పిల్లలే నేడు భుజాన వేసుకొని ఇంటికి తీసుకెళుతున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నాము. మండల పరిధిలోని చిన్న కంబలూరు గ్రామానికి వ్యక్తి ఏడవ తరగతి చదువు కుంటున్న తన కుమారుణ్ణి పొలం దగ్గరకు తీసుకెళ్లి అక్కడ కుమారునితో పొలం పనులు చేయిస్తుండగా ఇదే సమయంలో కన్నతండ్రి తను తెచ్చు కున్న మద్యాన్ని కడుపునిండా తాగి కళ్ళు కనపడకుండా నడిరోడ్డుపై పడిపోయాడు. ఇది గమనించిన కుమారుడు తన తండ్రి ఎందుకు పడిపోయాడో ఏమి జరిగిందోనని ఎలా తన తండ్రిని ఇంటికి తీసుకెళ్లాలో తెలియక నాన్న పదా ఇంటికి వెళ్దాం అంటూ తన తండ్రిని గంటల తరబడి కన్నీరు కారుస్తూ భయానికి లోనై బతిమాలుకుంటున్నా తన తండ్రి లేవలేదు. కన్న పిల్లల చేత కన్నీరు కార్పిస్తున్న మద్యానికి లోనైన తండ్రులు నేటి సమాజంలో ఎందరో.